# దూరవిద్యా కేంద్రం

# సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం

నాక్ ద్వారా **“B”** గ్రేడ్ గుర్తింపు పొందింది

## సమాచార సంపుటి

## 2025–26

Cell No. 7330623411
Website: www.teluguuniversity.ac.in
Email: distance@teluguuniversity.ac.in
Online Application: http://sprtu.softelsolutions.in

# దూరవిద్యాకేంద్రం
## సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం
పబ్లిక్ గార్డెన్స్, హైదరాబాద్ – 500 004.



**ఆచార్య వెలుదండ నిత్యానందరావు**

ఉపాధ్యక్షులు


## ఉపాధ్యక్ష వచనం

జీవితమంతా అధ్యయనం చేయాలనే అభిలాష నేడు ప్రతి ఒక్కరిలోనూ ఎక్కువవుతున్నది. వయస్సుతో నిమిత్తం లేకుండా కొత్త విషయాలు తెలుసుకోవాలి, ఆయా రంగాల్లో పరిశోధన ద్వారా ప్రావీణ్యం సంపాదించి పట్టాపొందాలి అనే ధ్యేయంతో పలువురు విద్యాభ్యాసాన్ని కొనసాగిస్తున్నారు. దీనిని గ్రహించిన విశ్వవిద్యాలయాలు దూరవిద్య ద్వారా పలు నూతన కోర్సులను ప్రారంభించి విద్యార్థులకు చేరువయ్యే ప్రయత్నం చేస్తున్నాయి. ఇది విద్యావిధానంలో పెనుమార్పులకు నాంది పలికింది. దీని ప్రభావం గత శతాబ్ది ఉత్తరార్థం నుంచీ ప్రస్ఫుటమవుతూ వస్తున్నది. ఈ పరివర్తన దిశలో దూరవిద్యావిధానాన్ని ప్రధాన సాధనంగా చేసుకొని లక్షల మందికి ఉన్నత విద్యను అందించడం జరుగుతున్నది. నేరుగా తరగతులకు హాజరై విద్యనభ్యసించడం వీలుపడని ఉద్యోగులు, గృహిణులు, రెగ్యులర్ కోర్సులు చేస్తున్న విద్యార్థులు తదితరులకు దూరవిద్య ఒక వరంగా మారింది. భవిష్యత్తులో కూడా దూరవిద్య ప్రాధాన్యం మరింత పెరుగుతుందనడంలో అతిశయోక్తి ఏమాత్రం లేదు. దేశవ్యాప్తంగా దూరవిద్య విస్తరించడానికి విస్తృతావకాశాలున్నాయి.

తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి, కళలు, చరిత్ర తదితర రంగాల్లో సమగ్ర వికాసం లక్ష్యంగా 1985 డిసెంబర్ 2న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఏర్పాటైంది.

2001లో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం దూరవిద్యాకేంద్రాన్ని నెలకొల్పింది. ప్రధానంగా తెలుగు విశ్వవిద్యాలయ లక్ష్యాలు ప్రతిబింబించే కోర్సులనే దూరవిద్యాకేంద్రం నిర్వహిస్తున్నది. వ్యాపారదృష్టికి తావివ్వకుండా తెలుగు వారి భాష, సాహిత్యం, సంస్కృతులకు ప్రాచుర్యం కల్పించడం, వీటిని ముందుతరాలకు అందించడం ధ్యేయంగా కోర్సులను ప్రవేశపెట్టడం జరిగింది. సంగీతం, టెలివిజన్ జర్నలిజం, జ్యోతిషం, సినిమా రచన వంటి విషయాల్లో కోర్సులను నిర్వహిస్తున్నది. దూరవిద్యాకేంద్రంలో కోర్సులను అభ్యసిస్తున్న విద్యార్థులందరికీ కొత్తగా చేరదలచుకునే వారికి విశ్వవిద్యాలయం స్వాగతం పలుకుతున్నది.

ఈ విశ్వవిద్యాలయం దూరవిద్యాకేంద్రం ద్వారా నిర్వహిస్తున్న వివిధ కోర్సులకు సంబంధించిన సమగ్ర సమాచారం ఈ ప్రాస్పెక్టస్‌లో పొందుపరుస్తున్నాం. 20 24–25 విద్యా సంవత్సరం దూరవిద్య కోర్సుల సమాచార సంపుటి మీకు కావాల్సిన సమాచారాన్ని అందించి కోర్సులు పూర్తి చేసేందుకు దోహదపడుతుందని భావిస్తున్నాను.

**ఆచార్య వెలుదండ నిత్యానందరావు**

## విద్యాత్మక ప్రణాళిక – 2025-26

| | | | |
|---|---|---|---|
| 1. | ఆలస్యపు రుసుము లేకుండా ప్రవేశ దరఖాస్తు సమర్పించడానికి చివరి తేది | : | 31.3.2026 |
| 2. | ఆలస్యపు రుసుము రూ.200/- చెల్లిస్తూ ప్రవేశ దరఖాస్తు సమర్పించడానికి చివరి తేది | : | 30.4.2026 |
| 3. | కాంటాక్టు తరగతులు | : | ప్రవేశం పొందిన విద్యార్థులకు ఆగష్టు నెలలో SMS ద్వారా Whatsapp ద్వారా మరియు విశ్వవిద్యాలయ వెబ్ సైట్ ద్వారా సమాచారం ఇవ్వడం జరుగుతుంది. |
| 4 | సి.సి.ఎం.టి. రెస్పాన్స్ షీటు సమర్పించడానికి చివరితేది | : | జూన్ 2026 |
| 5. | పి.జి. డిప్లొమా టీవి జర్నలిజం కోర్సుకు డాక్యుమెంటరీ ఫిల్మ్ సమర్పించడానికి చివరి తేది | : | జూన్ 2026 |
| 6. | వార్షిక పరీక్షలు | : | అక్టోబరు /**నవంబర్** 2026 |

★★★

## దూరవిద్యాకేంద్రం కోర్సులకు సంబంధించి గుర్తుంచుకోదగిన ముఖ్య తేదీలు

1. నమోదు, దరఖాస్తుల సమర్పణ ఆరంభ తేది: 22.01.2026
2. ప్రాస్పెక్టస్ 22.01.2025 నుంచి విశ్వవిద్యాలయ వెబ్సైట్ లో అందుబాటులో ఉంటుంది.

| | | |
|---|---|---|
| 1. | పరిచయం | 5 |
| 2. | దరఖాస్తు చేసుకునే విధానం | 5 |
| 3 | అర్హతలు | 7 |
| 4. | కోర్సు ఫీజులు మరియు పరీక్ష ఫీజుల వివరాలు | 8 |
| 5. | పాఠ్య సామగ్రి  మరియు పేపర్ల వివరాలు | 9 |
| 6. | అనుసంధాన తరగతులు (కాంటాక్టు తరగతులు) | 11 |
| 7. | డాక్యుమెంటరీ సి.డి. | 11 |
| 8. | మూల్యాంకనం, ఉత్తీర్ణత శ్రేణుల వివరాలు | 11 |
| 9. | మెరుగుదల పరీక్ష | 11 |
| 10. | పరీక్షాకేంద్రం కేటాయింపు | 12 |
| 11. | పునఃప్రవేశం | 12 |
| 12. | ఒకే సమయంలో రెండు కోర్సులలో నమోదు | 13 |
| 13. | రీ రిజిస్ట్రేషన్ | 13 |
| 14. | ద్వితీయ సంవత్సరంలోకి ప్రమోట్ కావడం | 13 |
| 15. | కోర్సు నిర్వహణ | 13 |


★ ★ ★

## 1. పరిచయం

ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజల భాష, సాహిత్యం, సంస్కృతి, కళలు, చరిత్ర, జానపద విజ్ఞానం తదితర రంగాలలో వారి అవసరాలను తీర్చాలనే సమున్నత లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1985 లో తెలుగు విశ్వవిద్యాలయాన్ని స్థాపించింది. దేశంలో ఉన్న ఐదు భాషా విశ్వవిద్యాలయాలలో ఇది ఒకటి. స్థాపించిన అనతి కాలంలోనే ఈ విశ్వవిద్యాలయం తెలుగు భాష, సాహిత్యం, చరిత్ర, సంస్కృతి, పత్రికారచన, లలిత కళలు వంటి అనేక రంగాలలో విశేష కృషి సలిపింది.

హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా శ్రీశైలం, రాజమండ్రి, కూచిపూడి, వరంగల్‌లలో ఈ విశ్వవిద్యాలయానికి ప్రాంతీయ ప్రాంగణాలు ఉన్నాయి. హైదరాబాదులోని ప్రధాన ప్రాంగణంలో భాష, లలితకళలు, పత్రికా రచన, జ్యోతిషం, తులనాత్మక అధ్యయనం, అనువాదం వంటి అధ్యయనాంశాలలో వివిధ స్థాయిల్లో కోర్సులు ఉన్నాయి. అలాగే రాజమండ్రి ప్రాంగణంలో తెలుగు సాహిత్యం, శ్రీశైల ప్రాంగణంలో తెలుగువారి చరిత్ర, వరంగల్ ప్రాంగణంలో జానపద విజ్ఞానం, పేరిణి, ఆంధ్రనాట్యం, కూచిపూడి ప్రాంగణంలో కూచిపూడి నృత్యంవంటి అధ్యయనాంశాలలో వివిధ స్థాయిల్లో కోర్సులు ఉన్నాయి.

బోధన, పరిశోధన, ప్రచురణ, విస్తరణ సేవలు లక్ష్యంగా విశ్వవిద్యాలయం మొత్తం ఆరు పీఠాలు, ఒక కళాశాల, పదహారు శాఖలు, ఐదు కేంద్రాలతో తన కార్యకలాపాలు కొనసాగిస్తున్నది. ఇవి కాక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన పన్నెండు సంగీత, నృత్య కళాశాలల విద్యాత్మక పర్యవేక్షణ కూడా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నిర్వహిస్తోంది.

పరిశోధన, పి.జి., పి.జి. డిప్లొమా, డిప్లొమా అండ్ సర్టిఫికెట్ స్థాయిలలో మొత్తం 59 కోర్సులను రెగ్యులర్ విధానంలో విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్నది. విశాలమైన ఆడిటోరియం, అత్యాధునిక కాన్ఫరెన్స్ హాల్, చిత్రవాణి (ఆడియో–విజువల్ స్టూడియో) వంటి సౌకర్యాలతో పాటు కంప్యూటర్ నెట్ వర్కింగ్ సదుపాయం కూడా అందుబాటులో ఉంది.

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం అందిస్తున్న సంప్రదాయ, విలక్షణమైన కోర్సులను ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ అందుబాటులోకి తీసుకువచ్చే ఉద్దేశంతో 2001లో విశ్వవిద్యాలయం దూరవిద్యాకేంద్రాన్ని నెలకొల్పింది. దేశంలోనే ప్రప్రథమంగా ప్రస్తుతం పి.జి. డిప్లొమా, డిప్లొమా, సర్టిఫికెట్ కోర్సులను దూరవిద్యాకేంద్రం నిర్వహిస్తోంది.

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని వివిధ శాఖలు బోధన, పరిశోధన నిర్వహిస్తున్న అంశాలలోనే దూరవిద్యాకేంద్రం కోర్సులను నిర్వహిస్తున్నది.

## 2. దరఖాస్తు సమర్పించే విధానం

### 2.1. ముఖ్యాంశాలు

2020–21 విద్యాసంవత్సరం నుండి విశ్వవిద్యాలయం 'ఆన్ లైన్ అడ్మిషన్ విధానాన్ని' (Online Admission System) ను ప్రవేశపెట్టింది. దరఖాస్తును విద్యార్థులకు భౌతికంగా విశ్వవిద్యాలయం ఇవ్వదు. ప్రవేశం పొందాలనుకునే వారు http://sprtu.softelsolutions.in ను సందర్శించి ఆన్ లైన్లో రిజిస్టర్ చేసుకొని అప్లికేషన్ ను సమర్పించాలి. మరింత సమాచారం కోసం www.teluguuniversity.ac.in వెబ్ సైట్ ను సందర్శించండి.

ఆన్ లైన్లో దరఖాస్తు సమర్పించే అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లను మరియు ఫోటోలను స్కాన్ చేసి సూచించిన పరిమాణానికి (KB) కుదించి అప్ లోడ్ చేయవలసి ఉంటుంది. అభ్యర్థులు సమర్పించిన విద్యార్హతలు మరియు ఆధార్ లోని వివరాల మేరకు కోర్సు పూర్తైయిన తర్వాత ఇచ్చే సర్టిఫికెట్లలో పొందుపరచడం జరుగుతుంది.

మహిళా అభ్యర్థినులు వివాహం జరిగిన పిమ్మట కూడా, SSC మెమో లేదా స్కూల్ TC లేదా అఫిడవిట్ లో ఉన్న విధంగా ఇంటిపేరు, తండ్రి పేరు రాయాలి. వారు భర్త ఇంటి పేరు గాని, భర్త పేరుగాని రాయకూడదు.

అభ్యర్థులు తమ చెల్లింపులను http://sprtu.softelsolutions.in ద్వారా కేంద్రానికి చెల్లించాలి. నగదు/డి.డి లను స్వీకరించబడవు. అభ్యర్థులు కేంద్రంలోని సిబ్బందికి గానీ మరెవ్వరికీ కూడా నగదును ఇవ్వకూడదు. ఇటువంటి లావాదేవీలకు విశ్వవిద్యాలయం బాధ్యత వహించదు.

కోర్సు చేస్తున్నప్పుడుగాని, కోర్సు పూర్తి అయిన తరువాత గాని కులం మరియు జనన తేదీల విషయంలో మార్పులు చేయడం జరగదు.

మీకు కావలసిన సమాచారం, మార్గదర్శకాల కోసం వ్యక్తిగతంగా కాని, 7330623411 సెల్ ఫోను నెంబర్ (Whatsapp) ద్వారా గాని కేంద్రాన్ని సంప్రదించవచ్చు.

## 2.2. అభ్యర్థులకు ముఖ్యమైన సూచనలు

- తప్పని సరిగా మీ మొబైల్ నెంబరును (దానికి విధిగా Whatsapp కలిగి ఉండాలి) నమోదు చెయ్యాలి.
- మా వెబ్ సైట్ www.teluguuniversity.ac.in ను సందర్శించండి.
- ఐడి కార్డు జాగ్రత్త చేసుకోండి.
- చిరునామా మార్పు, మారిన ఫోను నెంబర్లు వివరాలు దూరవిద్యాకేంద్రానికి వెంటనే తెలియజేయాలి.
- పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, దూరవిద్యాకేంద్రానికి వచ్చేటప్పుడు తప్పనిసరిగా ఐడి కార్డు తేవాలి.
- మొదటి సంవత్సరం పరీక్షకు నమోదు తప్పనిసరి అలా కానిపక్షంలో తరువాతి సంవత్సరాలకు ప్రమోట్ కాబడరు.
- స్టడీ మెటీరియల్ అడ్మిషన్ పొందిన నెలరోజులలోపు వ్యక్తిగతంగా వచ్చి తీసుకోని వారికి పోస్టుద్వారా పంపడం జరుగుతుంది.
- ఒకసారి చెల్లించిన ఫీజు తిరిగి వాపసు ఇవ్వడం జరగదు. విద్యార్థులకు ఏ వర్గానికీ ఫీజు రాయితీలు ఉండవు.
- మీ ఉత్తర ప్రత్యుత్తరాల్లో కింది సమాచారం తప్పనిసరిగా ఇవ్వాలి.

ఎన్ రోల్ మెంట్ నెంబరు

కోర్సు పేరు

విషయం (సబ్జెక్టు)

- మీ కోర్సు పూర్తయ్యేవరకు 1) ఫీజు కట్టిన రశీదులు 2) ఐడి కార్డు యూజర్ ఐడి, పాస్వర్డ్ లను భద్రంగా ఉంచుకోవాలి.

- ప్రవేశం పొంది, పూర్తి ఫీజు చెల్లించిన పిమ్మట లభ్యతను బట్టి స్టడీ మెటియల్ ను పూర్తిగా ఇవ్వడం జరుగుతుంది.
- ఎన్ రోల్ మెంట్ నెంబరు, హాల్ టికెట్ నెంబరు ఒకటే అని గుర్తుంచుకోండి.
- ఆన్లైన్లో దరఖాస్తు సమర్పించినవారు ఫీజు చెల్లించిన వారు కేంద్రంలో రిజిస్ట్రేషన్ వివరాలను తెలిపి స్టడీమెటీరియల్ తీసుకోవచ్చు.
- పరీక్షలు/ఫలితాలు/మార్కులు/ధ్రువపత్రాలకు సంబంధించిన వ్యవహారాలు పరీక్షల నియంత్రణాధికారి, (కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్) పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్ వారి పరిధిలో ఉంటాయి.

- సోమవారం నుండి శనివారం వరకు గల పనిదినాలలో ఉదయం గం.10.30 ని.ల నుండి మధ్యాహ్నం 1.00 వరకు మరియు మధ్యాహ్నం గం.2.00.ల నుండి సాయంత్రం గం.4.45ని.ల వరకు మాత్రమే విద్యార్థులకు సేవలు అందించడం జరుగుతుంది.
- చట్టసంబంధమైన వ్యవహారాలు (లీగల్ మేటర్స్) హైదరాబాదు నగర జ్యూరి డిక్షన్కే పరిమితం.
- అభ్యర్థులు ప్రవేశ సమయంలోనే ఎంపికలో స్పష్టంగా ఉండాలి. ఒకసారి ఎంపిక చేసుకున్న కోర్సును మార్చుకోవడానికి వీలుపడదు.
- పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, దూరవిద్యాకేంద్రం విద్యార్థులకు బస్ పాస్, హాస్టలు వసతి ఉండవు.
- దూరవిద్యకు సంబంధించిన సమాచారం, ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపవలసిన చిరునామా.

డైరెక్టర్, దూరవిద్యాకేంద్రం, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాదు – 500 004

### 2.3. జతపరచవలసినవి

ఎన్నుకున్న కోర్సుకు సూచించిన అర్హతల ఆధారంగా ఈ దిగువ సూచించిన సర్టిఫికెట్స్ మరియు ప్రతులను రెండు సెట్లు దరఖాస్తుతో జతపరచి పోస్టు ద్వారా కేంద్రానికి పంపవలసి ఉంటుంది.

1. డిగ్రీ సర్టిఫికెటు
2. మార్కుల జాబితా
3. ఎస్.ఎస్.సి/ఇంటర్
4. ఆధార్ కార్డు
5. బర్త్ సర్టిఫికెట్ (అన్ని కోర్సులవారు తప్పనిసరిగా సమర్పించాలి)

### 2.4. రెండవ, తదుపరి సంవత్సరాల కోర్సు ఫీజు చెల్లించడం

వార్షిక పరీక్షలు అయిన వెంటనే, పరీక్షా ఫలితాలతో సంబంధం లేకుండా తదుపరి సంవత్సరం కోర్సు ఫీజును పరీక్ష ఫీజుతో కలిపి http://sprtu.softelsolutions.in ద్వారా చెల్లించిన వారందరూ పాఠ్యసామగ్రి పొందడానికి అర్హులు.

## 3. అర్హతలు

- **పి.జి. డిప్లొమా ఇన్ టెలివిజన్ జర్నలిజం** :గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి ఏదైనా డిగ్రీ చేసి ఉండాలి.
- **పి.జి. డిప్లొమా ఇన్ జ్యోతిర్వాస్తు** :గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి ఏదైనా డిగ్రీ చేసి ఉండాలి.
- **డిప్లొమా ఇన్ జ్యోతిషం** :ఇంటర్మీడియెట్‌లో ఉత్తీర్ణులై ఉండాలి.
- **డిప్లొమా ఇన్ లైట్ మ్యూజిక్ (లలిత సంగీతం)** : చదవడం, రాయడం వచ్చి ఉండాలి. లలిత సంగీతం పట్ల ఆసక్తి కలిగి ఉండాలి.
- **డిప్లొమా ఇన్ ఫిల్మ్ రైటింగ్** :ఎస్.ఎస్.సి. ఉత్తీర్ణులై ఉండాలి.
- **సర్టిఫికెట్ కోర్సు ఇన్ జ్యోతిషం** :ఎస్.ఎస్.సి. ఉత్తీర్ణులై ఉండాలి.
- **సంగీత విశారద** :ఈ కోర్సు మొదటి సంవత్సరంలో చేరే నాటికి అభ్యర్థి వయస్సు 12 సంవత్సరాలు నిండి ఉండాలి.
- **సర్టిఫికెట్ కోర్సు ఇన్ మోడరన్ తెలుగు** : ఎస్.ఎస్.సి. లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి. ఈ కోర్సు తెలుగు రాని వారి కోసం ముఖ్యంగా తెలుగు భాషేతరుల ఉపయోగం కోసం ఉద్దేశించింది. **ప్రాథమిక స్థాయి నుంచి పి.జి** వరకు ఇంగ్లీష్ మీడియంలో చదివిన వారు కూడా ఈ కోర్సులో ప్రవేశానికి అర్హులు

★ ★ ★

**4. కోర్సులు మరియు పరీక్ష ఫీజుల వివరాలు(ఆన్లైన్ లో చెల్లించాలి)**

**కాలవ్యవధి, మాధ్యమం, ఫీజులు (ఒక్కో సంవత్సరానికి)**

| క్రమ సంఖ్య Sl. No | కోర్సు పేరు Course Name | కాలవ్యవధి Duration | మాధ్యమం Medium | మొదటి సంవత్సరం కోర్సు ఫీజు రూ.లలో Total Fee | | |
|---|---|---|---|---|---|---|
| | | | | నమోదు ఫీజు Application Fee | మొత్తం రూ. కోర్సు ఫీజు & పరీక్ష ఫీజు Total Tuition Fee & Exam Fee | మొత్తం రూ. కోర్సు ఫీజు & పరీక్ష ఫీజు Total Tuition Fee & Exam Fee |
| | **పి.జి. డిప్లొమా కోర్సులు (P.G. Diploma Courses)** | | | | | |
| 1. | టెలివిజన్ జర్నలిజం Television Journalism | ఒక సంవత్సరం One Year | తెమీ Telugu | 300/- | 7500/- | --- |
| 2. | జ్యోతిర్వాస్తు Jyothirvastu | ఒక సంవత్సరం One Year | తెమీ Telugu | 300/- | 6000/- | --- |
| | **డిప్లొమా కోర్సులు (Diploma Courses)** | | | | | |
| 3 | లలిత సంగీతం Light Music | రెండు సంవత్సరాలు Two Year | తెమీ Telugu | 300/- | 4700/- | 5,100/- **2nd year** |
| 4 | సినిమా రచన Film Writing | ఒక సంవత్సరం One Year | తెమీ Telugu | 300/- | 8700/- | --- |
| 5 | జ్యోతిషం Jyotisham | ఒక సంవత్సరం One Year | తెమీ Telugu | 300/- | 4400/- | --- |
| | **సర్టిఫికెట్ కోర్సులు (Certificate Courses )** | | | | | |
| 6 | జ్యోతిషం Jyotisham | ఒక సంవత్సరం One Year | తెమీ Telugu | 300/- | 3200/- | --- |
| 7 | సంగీత విశారద Sangeeta visarada | ఆరు సంవత్సరాలు Six Years | తెమీ Telugu | 300/- | 2800/- 1st year to 5th year Every Year | 3,200/- **6th year** |
| 8 | ఆధునిక తెలుగు Certificate Course in Modern Telugu | ఒక సంవత్సరం One Year | తెమీ Telugu | 300/- | 2600/- | --- |

5. పాఠ్య సామగ్రి మరియు పేపర్ల వివరాలు (కాలపరిమితి)

## 5.1. పి.జి. డిప్లొమా ఇన్ టెలివిజన్ జర్నలిజం (మార్కులు : 500) (ఒక సంవత్సరం)

పేపర్–1: టెలివిజన్ చరిత్ర

పేపర్–2: టెలివిజన్ రిపోర్టింగ్

పేపర్–3: టెలివిజన్ స్క్రిప్ట్ రచన

పేపర్–4: టెలివిజన్ ప్రొడక్షన్

పేపర్–5: ప్రాజెక్ట్ (8 నిముషాల నిడివికల డాక్యుమెంటరీ న్యూస్ ఫీచర్)

## 5.2. పి.జి. డిప్లొమా ఇన్ జ్యోతిర్వాస్తు (మార్కులు : 400) (ఒక సంవత్సరం)

పేపర్–1: వాస్తుశాస్త్రం – ఆధునిక నిర్మాణ శిల్పం (ఆర్కిటెక్చర్)

పేపర్–2: ఆధునిక వాస్తు కళ (వాస్తు బేసిక్ ఆర్కిటెక్చర్ అండ్ ఇంజనీరింగ్)

పేపర్–3: జ్యోతిషశాస్త్రం–ప్రాథమిక అంశాలు

పేపర్–4: దేవాలయ వాస్తు – శిల్పరీతులు

## 5.3. డిప్లొమా ఇన్ జ్యోతిషం (మార్కులు: 300) (ఒక సంవత్సరం)

పేపర్–1: ఖగోళ విజ్ఞానం, ప్రాచ్య, పాశ్చాత్య పద్ధతులు

పేపర్–2: ముహూర్తం – గోచారం – శాంతిప్రక్రియలు

పేపర్–3: వాస్తు–ప్రశ్న–వైద్యజ్యోతిషం

## 5.4. డిప్లొమా ఇన్ లైట్ మ్యూజిక్ (లలిత సంగీతం) (రెండు సంవత్సరాలు)

**మొదటి సంవత్సరం (మార్కులు : 200)**

పేపర్–1: సిద్ధాంతం (థియరీ)

పేపర్–2: ప్రాయోగికం (ప్రాక్టికల్)

**రెండవ సంవత్సరం (మార్కులు : 300)**

పేపర్–1: సిద్ధాంతం (థియరీ)

పేపర్–2: ప్రాయోగికం (ప్రాక్టికల్)

పేపర్–3: ప్రాయోగికం (వాద్యపరికరాలతో)

## 5.5. డిప్లొమా ఇన్ ఫిల్మ్ రైటింగ్ (మార్కులు : 300) (ఒక సంవత్సరం)

పేపర్–1: ఫిల్మ్ స్క్రిప్ట్ రైటింగ్ – ఫండమెంటల్స్

పేపర్–2: రైటర్– స్క్రీన్ ప్లే

పేపర్–3: ఫిల్మ్ స్క్రిప్ట్ రైటింగ్ – ప్రాక్టికల్స్

## 5.6. సర్టిఫికెట్ కోర్స్ ఇన్ జ్యోతిషం (మార్కులు : 200) (ఒక సంవత్సరం)

పేపర్–1: జ్యోతిషశాస్త్రం–ప్రాథమిక అంశాలు – స్వరూప స్వభావాలు

పేపర్–2: జ్యోతిషశాస్త్రం – ఫలనిర్ణయ విధానాలు

## 5.7. సంగీత విశారద (ఆరు సంవత్సరాలు)

### మొదటి సంవత్సరం నుండి ఆరవ సంవత్సరం వరకు (మార్కులు : 200)

పేపర్–1: లక్షణం (సిద్ధాంతం)

పేపర్–2: లక్ష్యం (ప్రాయోగికం)

## 5.8. సర్టిఫికెట్ కోర్స్ ఇన్ మోడరన్ తెలుగు (CCMT) (మార్కులు : 200) (ఒక సంవత్సరం)

పేపర్–1: భాషాభ్యసనం –1

పేపర్–2: భాషాభ్యసనం –2

పేపర్–3: మౌఖిక పరీక్ష

★ ★ ★

## 6. అనుసంధాన తరగతులు (కాంటాక్టు క్లాసులు)

2025–26 విద్యా సంవత్సరంలో వివిధ కోర్సుల్లో కొత్తగా ప్రవేశం పొందిన విద్యార్థులకు 3/5 రోజులు అనుసంధాన తరగతులు హైదరాబాద్ ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుంది. అనుసంధాన తరగతులు జరిగే తేదీలను విద్యార్థులకు SMS ద్వారా whatsapp ద్వారా మరియు విశ్వవిద్యాలయం వెబ్సైట్ లో ఉంచడం జరుగుతుంది.

## 7. డాక్యుమెంటరీ సి.డి.

(1) సి.సి.ఎం.టి. విద్యార్థులు వార్షిక పరీక్షార్హత కోసం జూన్ 2026 ప్రతిస్పందన పత్రాలు (రెస్పాన్స్ షీట్స్) సమర్పించాలి.

(2) పి.జి. డిప్లొమా ఇన్ టెలివిజన్ జర్నలిజం విద్యార్థులు తమ డాక్యుమెంటరీ సి.డి.ని జూన్ 2026 లోగా సమర్పించాలి.

## 8. మూల్యాంకనం, ఉత్తీర్ణత శ్రేణుల వివరాలు

కోర్సు పూర్తయిన తదుపరి సాధించిన మొత్తం మార్కుల ఆధారంగా ఈ కింది విధంగా శ్రేణులు ఇవ్వడం జరుగుతుంది. శ్రేణులు ఇచ్చేటప్పుడు బ్యాక్ లాగ్ ద్వారాగానీ, మెరుగుదల ద్వారాగానీ పరీక్షలు రాసి ఉత్తీర్ణులైన విద్యార్థుల మార్కులు శ్రేణులకు పరిగణించబడవు.

**డిగ్రీ, డిప్లమా, సర్టిఫికెట్ కోర్సులు**

1. **డిస్టింక్షన్ – 70 శాతం ఆ పైన**
2. **ప్రథమ శ్రేణి – 60 నుండి 70 శాతం లోపు**
3. **ద్వితీయ శ్రేణి – 50 నుండి 60 శాతం లోపు**
4. **సామాన్యశ్రేణి – 35 నుండి 50 శాతం లోపు**
5. **35 శాతం కంటే తక్కువ అయితే ఉత్తీర్ణత పొందకపోవడం.**

## 9. మెరుగుదల పరీక్షలు

**అ) పేపరువారీ మెరుగుదల**

- ఒక్క పేపరులో లేదా మొత్తం పేపర్లలో పేపరు వారీ మెరుగుదలకు అనుమతించడం జరుగుతుంది.
- ప్రథమ సంవత్సరానికి ఒకసారి, ద్వితీయ సంవత్సరానికి ఒకసారి వార్షిక పరీక్షల్లో మాత్రమే పేపరువారీ మెరుగుదలకు అనుమతించడం జరుగుతుంది.
- ప్రథమ సంవత్సరంలో గాని ద్వితీయ సంవత్సరంలో గాని మెరుగుదల పరీక్షలు రాయాలనుకునే అభ్యర్థులు తరువాత వచ్చే పరీక్షల్లో తరువాతి బ్యాచ్ విద్యార్థులకు విశ్వవిద్యాలయం పరీక్షలు నిర్వహించినపుడు మెరుగుదల కోసం పరీక్ష రాయవలసి ఉంటుంది. **విద్యార్థి ప్రథమ లేదా ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షల్లో మొదటి అటెంప్ట్ లోనే ఒకటి లేదా రెండు మూడు పేపర్లలో మాత్రమే పాసైనప్పటికీ తరువాత వెంటనే వచ్చే పరీక్షల్లో బ్యాక్ లాగ్ (ఫెయిల్ అయిన పేపర్లు) పేపర్లతోపాటు పేపరువారీ మెరుగుదల రాసుకోవచ్చు. బ్యాక్ లాగ్ పేపర్లు పాసైన తరువాత ఆ పాసైన బ్యాక్ లాగ్ పేపర్లకు మెరుగుదల రాసుకోవడం వీలుపడదు. బ్యాక్ లాగ్ పేపర్లకు, మెరుగుదల రాసే పేపర్లకు వేర్వేరుగా దరఖాస్తు ఫారాలు సమర్పించాలి.**

- ❖ పేపరువారీ మెరుగుదలకు హాజరయ్యే అభ్యర్థులు రెండు పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధించిన పరీక్షను డివిజన్ అవార్డు కోసం ఎంచుకునే అవకాశం ఉంటుంది.

  **నోటు :** ***బ్యాక్ లాగ్ అనగా పరీక్షలకు నమోదు చేసుకొని ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ పేపర్లలో పరీక్షకు హాజరు కాకపోవడం, లేదా ఫెయిల్ కావడం, లేదా తమ బ్యాచ్ విద్యార్థులతో పాటు పరీక్షలకు నమోదు చేసుకోకపోవడం.***

**ఆ) సమిష్టి మెరుగుదల :**

ప్రథమ, ద్వితీయ సంవత్సరాలలో పేపరువారీ మెరుగుదలకు అన్ని అవకాశాలు పూర్తయిన అభ్యర్థులు కింది నిబంధనలకు లోబడి మొత్తంగా మెరుగుదల కోసం పరీక్షలు రాసుకోవడానికి అనుమతి పొందవచ్చు.

- ❖ పేపరువారీ కాకుండా మొత్తం పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులను మాత్రమే సమిష్టి మెరుగుదలకు అనుమతించడం జరుగుతుంది. ప్రథమ లేదా ద్వితీయ సంవత్సరాలకు గాని, ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు కలిపి గాని సమిష్టి మెరుగుదలకు హాజరు కావచ్చు. వీరు పరీక్షలకు హాజరయ్యే సమయంలో ఏ సిలబస్, ఏ పరీక్ష విధానం అమలులో ఉంటుందో దాని ప్రకారమే మెరుగుదల పరీక్షలు రాయవలసి ఉంటుంది.
- ❖ ప్రథమ లేదా ద్వితీయ సంవత్సరాలలో లేదా ప్రథమ, ద్వితీయ సంవత్సరాలలో కలిపి సమిష్టి మెరుగుదలకోసం పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు గతంలో (తొలిసారి) అన్ని పేపర్లు రాసి పాసైన వారు, మళ్ళీ (రెండవ సారి) అన్ని పేపర్లు మెరుగుదలకోసం రాసి పాసైన సందర్భంలో తొలిసారి లేదా రెండవ సారి రాసిన పరీక్షలలో దేనిలో ఎక్కువ మార్కులు వస్తే ఆ పరీక్ష మార్కులు మాత్రమే ఎంపిక చేసుకోవాలి. అంతేగానీ రెండు పరీక్షలలో పేపరు వారీగా బాగా మార్కులు వచ్చిన (ఒక్కొక్క పేపరును) పేపర్లను ఎంచుకునే వీలు ఉండదు.
- ❖ ప్రథమ లేదా ద్వితీయ సంవత్సరాలలో లేదా ప్రథమ, ద్వితీయ సంవత్సరాలలో కలిపి సమిష్టి మెరుగుదల కోసం ప్రథమ, ద్వితీయ సంవత్సరాలలో ఒక్కో సంవత్సరానికి రెండు అవకాశాల చొప్పున మాత్రమే అనుమతించడం జరుగుతుంది. ఇది కూడా ప్రథమ, ద్వితీయ సంవత్సరాల పరీక్షలు రాసి పాసైన తరువాతి నాలుగు సంవత్సరాల కాలంలో మాత్రమే అనుమతించడం జరుగుతుంది.
- ❖ పైన పేర్కొన్న రెండు విధానాలలో మెరుగుదల పరీక్షలు రాసిన విద్యార్థులు డిస్టింక్షన్ కోసం గాని, మెడల్స్ కోసం గాని బహుమతుల కోసం గాని, మెరిట్ సర్టిఫికెట్ల కోసం గాని అర్హులు కారు.

## 10. పరీక్షాకేంద్రం కేటాయింపు మరియు పరీక్షల నిర్వహణ

సాధారణంగా దూరవిద్యాకేంద్రం ద్వారా నిర్వహించే పరీక్షలు అక్టోబరు / నవంబరు నెలలో హైదరాబాద్ ప్రాంగణంలో నిర్వహించబడతాయి.

## 11. పునఃప్రవేశం

ఈ విశ్వవిద్యాలయంలో గాని మరే ఇతర విశ్వవిద్యాలయంలోగాని రెగ్యులర్ గా లేదా దూరవిద్య ద్వారా ఒక కోర్సు చేసిన అభ్యర్థులు తిరిగి అదే కోర్సులో ప్రవేశం పొందడానికి అర్హులు కారు.

## 12. ఒకే సమయంలో రెండు కోర్సులలో నమోదు

దూరవిద్యాకేంద్రం నిర్వహించే కోర్సులలో ప్రవేశం పొందే విద్యార్థులు ఈ విశ్వవిద్యాలయంలో లేదా మరే ఇతర విశ్వవిద్యాలయంతో కలుపుకొని ఒకే సమయంలో రెండు కోర్సులలో నమోదు చేసుకోవడంగాని, ఒకే సమయంలో రెండు పరీక్షలకు నమోదు చేసుకోవడంగాని నిబంధనలకు విరుద్ధం.

## 13. రీ రిజిస్ట్రేషన్

దూరవిద్యాకేంద్రం నిర్వహిస్తున్న కోర్సులలో చేరే విద్యార్థులు కోర్సు కాలవ్యవధికి రెట్టింపు కాలంలోగా కోర్సు పూర్తి చేసుకోవలసి ఉంటుంది. నిర్ణయించిన కాలవ్యవధిలోగా కోర్సు పూర్తి చేసుకోలేని పక్షంలో వారి ప్రవేశాన్ని రద్దు చేయడం జరుగుతుంది.

## 14. ద్వితీయ సంవత్సరంలోకి ప్రమోట్ కావడం

ప్రథమ సంవత్సరం పరీక్షలకు నమోదు చేసుకున్న విద్యార్థులు మాత్రం వారు పరీక్షలు రాసిన లేదా ఏవైనా కారణాల చేత పరీక్షలు రాయకపోయినప్పటికీ రెండవ సంవత్సరంలోకి ప్రమోట్ అవుతారు.

## 15. కోర్సు నిర్వహణ

దూరవిద్యాకేంద్రం నిర్వహించే కోర్సులలో తగినంత మంది విద్యార్థులు ప్రవేశం పొందినప్పుడు మాత్రమే కోర్సు నిర్వహించడం జరుగుతుంది. కోర్సులు, పరీక్షల నిర్వహణకు సంబంధించిన న్యాయపరమైన లావాదేవీలు ఏమైనా ఉన్నట్లయితే అవి హైదరాబాద్ పరిధిలోనే పరిష్కరించుకోవలసి ఉంటుంది.

★ ★ ★